## Eenadu

# త్వరలో అధ్యాపకుల పోస్టుల భర్తీ

## టీఎస్‌పీఎస్‌సీ ఛైర్మన్ ఆచార్య ఘంటా చక్రపాణి

**వరంగల్, న్యూస్‌టుడే :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం సమాలోచనలు చేస్తుంది. ఈ ప్రక్రియ పూర్తికాగానే ఖాళీలను బట్టి కొత్తగా అధ్యాపకుల పోస్టుల భర్తీకి ప్రకటన ఇస్తామని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ ఆచార్య ఘంటా చక్రపాణి వెల్లడించారు. మంగళవారం వరంగల్‌లోని పడిశాల వీరభద్రయ్య శత జయంతి ఉత్సవాలకు హాజరైన ఆయన మాట్లాడారు. ఎయిడెడ్ కళాశాలలు, పాఠశాలల్లో అధ్యాపకులు, ఉపాధ్యాయుల కొరత ఉందని చాలా సార్లు వినతులు వచ్చాయని, వీటిని భర్తీ చేసేందుకు తన వంతు బాధ్యతగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. కాంట్రాక్టు అధ్యాపకుల క్రమబద్ధీకరణపై న్యాయపరమైన సమస్యలు అడ్డంకిగా మారాయని, అందుకే ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం లేదన్నారు. దీనిపై నిర్ణయం వెలువడగానే.. అధ్యాపకుల పోస్టుల భర్తీకి చర్యలు చేపడతామన్నారు